Regd. No. H. 18.

ఏడి ప్రతి 0-30 పై.

శుక్రవారం 30-1-70

ఫిల్టరు పాయింట్లు
బోరు వెల్సు
పైపులకు స్టాటుపైపు, డిల్లింగు పైపు
తెల్లుకోయుట వగైరా వర్కుషాపు
పనులకు
భవాని ఎలక్ట్రిక్ మెకానికల్
ఇండస్ట్రియల్ వర్క్సు
(వినాయక సినిమా కాంపౌండులో)
ట్రంకురోడ్డు — నెల్లూరు
ఫోను: 459.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 42 — సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి — సంచిక 5

శివరాత్రికి శ్రీశైలయాత్ర బ్రహ్మం
గారి మఠం - హైదరాబాదు నాగా
ర్జున సాగర్‌తో - భోజనంతోకలిపి
రూ. 45/- లు, 4 రోజులు.
2-3-1970 తేదినుండి.
అన్నపూర్ణ అండ్ జగద్గురు
శంకర యాత్రాసంస్థ,
కస్తూరిదేవి నగర్
పొగతోట — నెల్లూరు.

## నెల్లూరులో

# సిండికేట్ సభలు

# తమ పార్లమెంటరీ పార్టీకి సింహపురిలో పడిన బోణీ



నెల్లూరు బహిరంగ సభావేదిక నలంకరించిన సిండికేట్ కాంగ్రెస్ నాయకులు—జి. కాం. అధ్యక్షులు, కుడినుండి వరుసగా: మెగోరె, తిక్కవరపు రామరెడ్డి, నీలం సంజీవరెడ్డి, డి. ఇందిర, కర్నల్ డి. ఎస్. రాజు, అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి పెండేకంటి వెంకటసుబ్బయ్యగారలు.

అంద ఇండికేట్ (నవకాంగ్రెస్) మంత్రులు నెల్లూరు వచ్చిపోయిన నాలుగు రోజుల తర్వాత సిండికేట్ నాయకులు నెల్లూరును ముట్టడిచేసారు. వాళ్ళు నెల్లూరు రాజవీధులన్నిటా మద్రాసుబాణీ వందిళ్ళు వేయించి డబ్బుతగలేస్తే; వీళ్ళు స్వాగతాలు, నినాదాలతో సాదా అర్చీలుకట్టి డబ్బు పొదుపుచేసుకున్నారు. సెంట్రల్ బ్యాంకు నభాస్థలి ముందు వాళ్ళు అట్టలకాగితాలతో ఆట్టహాసమైన సినిమాటిక్ కోటగట్టించి శిగేల్మనిపిస్తే; వీళ్ళు నెల్లూరు వి. ఆర్. హైస్కూలు మైదానంలో అరుబయలు వున్నతమైన నభావేదిక నిర్మించి కారు బల్బుల తోరణాలతో విద్యున్మాలిక రించారు. (వి. ఆర్. హైస్కూలు మైదానంలో బహిరంగసభ గాబట్టి ఆ రోజు వి. ఆర్. ఈవెనింగ్ కాలేజీకి సెలవు ప్రకటించారు.)

ఇటీ స్థూలంగా ఇరువురి ఏర్పాట్లు ఆనం సంజీవరెడ్డిగారి అధ్వర్యంలో నవ కాంగ్రెస్‌వారివలె ఆట్టహాసంగా, వెగటుగా లేవు కాని, జి. కాం. సిండికేటీయులైన మేగోరె, టి సి. కె. ల ఏర్పాట్లు నముచితంగా పొదుపరితనంగానే వున్నవని



ఈరోజునుండి నేను సిండికేట్ కాంగ్రెస్ వాణ్ణి- అని తన నిర్ణయం బహిరంగ సభలో ప్రకటించినందుకు నెల్లూరు పార్లమెంటు సభ్యులు శ్రీ బెజవాడ దశరథరామరెడ్డిగార్ని పూలమాలతో అభినందిస్తున్న శ్రీ నీలం సంజీవరెడ్డి

చెప్పాలి వాళ్ళకు మంత్రిహోదాల అధికారం వుదికాబట్టి ఆడంబరాలు కావల్సి వచ్చింది, వీళ్ళకు అట్లాంటి అధికారం లేదు గాబట్టి అవసర ఏర్పాట్లుమట్టుకే చేసుకొన్నారు. అంతే తేడా. వీళ్ళకూ అధికారమనేది వుండివుంటే అప్పుడేమైవుండును నభలకు వచ్చిన జనాభాలెక్కలగూర్చి కొన్ని మాటలు చెప్పుకోవల్సివుంది. నెల్లూరువాళ్ళు ఎన్నన్నా నహనశీలురు. అన్ని మీటింగులకూ హాజరవుతారు. ఒకవేళ నాయకులకు అంతగా హాజరుకాకనే అవనమ్మకంవుంటే లారీలు, బస్సులు. మీదకు రాళ్ళు విసరి గలభాచేయుట. అట్టే గలభాచేయకుండానేదిరి ఎవరిదారిన వారు పోతారు. ఇది నెల్లూరివారి అనాది సంప్రదాయమే.

నెల్లూరు ఇండికేట్ నవ కాంగ్రెస్ నభలకు సాదిక్ ముఖ్యమంత్రి ఇతర

# వచ్చిన 30 వేల జనంలో ఇందిరమ్మ లేవనెత్తిన అంతరాత్మల వాదమే ప్రత్యక్షం!

అనేది వేరేవిషయమనుకోండి. ఇక్కడొక మాట చెప్పుకోవల్సివుంది. వాళ్ళమీటింగుకు వందిళ్ళ వేయవల్సివచ్చిందిగనుక గుంటలు పొతేందుకు రోడ్లకు రెండు వైపులా గుంతలు తవ్వవలసివచ్చింది. మళ్ళీ సభానంతరం ఆ పాతిన బొంగులు తీసేసుకోవాలకాబట్టి తీసేసుకున్నారు. అంతవరకు బాగుంది. ఆ తవ్విన గోతుల్ని పూడ్చాలనే పరధ్యాసే లేకపోయింది వాళ్ళకు.

మళ్ళీ నాలుగురోజుల వ్యవధిలోనే వీళ్ళసభగదా- ఆ వున్న గోతుల్లోనే వీళ్ళు గుంజలుపాతింది ఆర్చీలు గట్టుకోవచ్చు గదా, అహా, అట్లాచెయ్యలే. ఎవరు తవ్వుకున్న గోతుల్లో వాళ్ళే వడాలనేసామెత గుర్తుకొచ్చి కాబోలు వీళ్ళు వేరేచోట్ల గోతులు తవ్వి గుంజలుపాతి ఆర్చీలు కట్టించారు. వీళ్ళుగూడా గోతులుపూడ్చిన పాపాన పోలేదు. వెరసి ఫలితమేమిటంటే ముందే అంతంతమాత్రంగానేవున్న నెల్లూరురోడ్లు మరింతగా గోతులమయమై పోయాయి. ఎవరు తవ్విన గోతుల్లో వాళ్ళే పడలేదు గదా — ఆ నాలుగైదురోజులు నెల్లూరు సామాన్య మున్సిపల్ పౌరులు, నడిచేపౌరులకు బాధాకరం అయ్యింది. అయినా మన నాయకులు పెద్దపెద్ద విషయాలే పట్టించుకోకుండావుంటే ఇక ఈ చిన్న కొరకన్నా విషయాలు పట్టించుకుంటారా?

ఇక ఈపిట్టకథలుమాని నేరుగా సభలు కథకువస్తాం. ఆ వచ్చేముందు — ఈ ఈ ఇంకా కొందరు విషయంలో బాకీలు పెట్టి పూర్ణనుంది జనాన్ని తోలించుకరాగలరు. వాళ్ళవాళ్ళ అధికార హోదా గిరాలను బట్టి యివన్నీ జరుగుతుంటాయి. ఎట్లయితేనేం జనం హాజరైనట్లు జమ అవుతుంది. ఆ వచ్చినజనం అందరు నాయకులమాటలూ వింటారు, రాజమండ్రి పౌరుల్లాగా స్టేజి అరచటను మంత్ర్యాదులు వచ్చినా పై చెప్పిన ఏర్పాట్లు చేసి కొన్ని వకర్పంటీలు చేసినా వచ్చినజనం 15 వేలకు మించలేదన్నారు నిష్పాక్షికమైనలంచనాలతో. ఒకటిరెండువేలు ఎక్కువేసుకున్నా సిండికేట్ కాంగ్రెస్‌వారి సభలకు వచ్చిన జనం

—తరువాయి 7 వ పేజీలో

## ఆంధ్ర రైతుడిపో

ప్రొప్రయిటరు:— కె. వి. నరసారెడ్డి,
విట్టపాళెం — హాస్పిటల్ రోడ్డు.

### గూడూరు

మా వద్ద నేషనల్ సీడ్సు కార్పొరేషన్‌వారిచే సర్టిఫై చేయబడి నిర్ణయింపబడిన ధరలమేరకు అధిక దిగుబడినిచ్చు I R 8-68, జయ — పద్మ వరివిత్తనములు, C S H-1 జొన్న — స్వర్ణజొన్న H. B. 3 & 4 సజ్జ - పలురకముల కూరగాయల విత్తనములు దొరకును - మరియు సస్యరక్షణకు అనేక రకములైన మందులు. స్ప్రేయర్లు — స్ప్రేయరు విడిభాగములున్ను దొరకును.

## DWARAKA

Stockists :

MAFATLAL GROUP MILLS

WHOLE SALE AND RETAIL CLOTH MERCHANTS

TRUNK ROAD—NELLORE

Telephone : 946.

Latest & Moderate Varieties Available.

